నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 1 జనవరి 2024 : పేజీలు 10

## 2024 కాంగ్రెస్‌కు ఉజ్వల భవిష్యత్తు

- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వివరాలు 2లో



# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** కొత్త సంవత్సరం లోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎంపీ మిధున్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల సమన్వ యకర్త ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి ఉపా ధ్య క్షురాలు జకియా ఖానం, విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు 2024 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికి సుఖ సంతోషాలను, ఆయురా రోగ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో అమలవుతున్న సంక్షేమాభివృద్ధి ఫలాలనుపొంది ప్రతి ఒక్కరు అభివృద్ధి పథంలో పయనించాలని వారు ఓ ప్రకటనలో తెలిపారు.

# రోజురోజుకు మారుతున్న తంబళ్లపల్లి రాజకీయం

- తెలుగుదేశం పార్టీలో పెరుగుతున్న ఆశావాహులు
- టికెట్ కేటాయింపుపై నిశితంగా పరిశీలిస్తున్న అధిష్టానం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,పడమటి నియోజక వర్గాల్లో ఒక్కటైన తంబళ్లపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జోరు మీద ఉన్నట్లు కనబ డుతోంది. ఇప్పటికే తంబ లపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యే ఏ.విలక్ష్మి దేవమ్మ కుటుంబం తోపాటు తాజా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ మరియు అధికార పార్టీ 12 అక్రమ కేసులు పెట్టినా కార్యకర్తల కోసం శ్రమిస్తున్న రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, యువ నాయకులు దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి,వలిగి మధుసూదన్ రెడ్డిలు టిడిపి తరఫున టికెట్లు ఆశిస్తున్న వారిలో ఉన్నారు. అదేవిధంగా వీరే కాకుండా కొత్తగా కాపు సామాజిక వర్గానికి చెందిన ఎన్ఆర్ఐ టిడిపి నాయకులు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచా రం. త్వరలోనే నియోజక వర్గంలో పదివేల మంది రైతులతో భారీ ఎత్తున రైతుసదస్సు ఏర్పాటుచేసి తదనంతరం కార్యాచరణ రూపొందించు కున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే తంబలపల్లి నియోజకవర్గంలో తెదేపాపార్టీ తరఫున ఆశావహులు రోజురోజుకు పెరుగు తున్నట్లు తెలుస్తోంది. అధికారపార్టీ నేతపై ఉన్న అసంతృప్తి, తెలుగుదేశం పార్టీకి అలుకు అనుకూల పవనాలు బలంగా ఉండడంతో తమకు కలిసి వస్తుందని ఆలోచనలో నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసేందుకు పెరుగుతున్న ఆశావా హులలో ఎవరికి టికెట్ కేటాయించాలో సందిగ్ధంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఉన్నట్లు పార్టీ వర్గాలలో చర్చ నడుస్తోంది. అయితే టికెట్టు ఎవరికి కేటాయించాలనే విషయానే అంశాన్ని పార్టీ అధిష్టానం నిశితంగా పరిశీలిస్తోంది. ఏదిఏమైనా సంక్రాంతి తర్వాత టిడిపి టికెట్ ఎవరికైనా విషయం తేలిపోనున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నవరత్నాలు కాదు., నవ మోసాలు..

వివరాలు 4లో..





## సెంట్రల్ బోలే వార్డు పనులు జరుగుతున్న ప్రాంతాన్ని తనిఖీ

వివరాలు 2లో..


















# నాలుగవ రోజు ఓటర్స్ నమోదు అవేర్నెస్ ప్రోగ్రాం

**కడప మేజర్ న్యూస్:**కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు సందర్భంగా సింగపూర్ టౌన్షిప్ నందు భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకొని ఈ దేశానికి మంచి ప్రభుత్వాన్ని అందించాలనే ఉద్దేశంతో 18 సంవత్సరం నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ చెప్పలి రాజారావు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో సింగపూర్ టౌన్షిప్ ప్రెసిడెంట్ బండి రాఘవరెడ్డి, సెక్రటరీ మల్లికార్జునరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ ప్రభాకర్ రెడ్డి, ఈసీ మెంబర్ మల్లికార్జున్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు చంద్రమౌళి, విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రజలకు మంచి జరగాలి

**- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,నాగూర్ వలి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం ప్రజలకు టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మరియు టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ వలి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ 2024 నూతన సంవత్సరంలో తెలుగుదేశం - జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రభుత్వం సుపరిపాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకొన్నారు.ఈ నూతన సంవత్సరంలో కొత్త ఆశలు,కొత్త అవకాశాలు,సరికొత్త ఆనందాలతో ప్రజలంతా సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.పాడిపంటలు సమృద్ధిగా పండాలని,తద్వారా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.కొత్త సంవత్సరంలో ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని,గత సంవత్సర చేదు జ్ఞాపకాలు చెరిగిపోయి నూతన ఉత్సాహంతో ప్రజలంతా అభివృద్ధి పథంలో పయనించి,అద్భుత ఫలితాలు సాధించాలని కోరుకుంటూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్నామన్నారు.

# సెంట్రల్ బోలె వార్డు పనులు జరుగుతున్న ప్రాంతాన్ని తనిఖీ

**-మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డితో కలిసి సెంట్రల్ బోలె వార్డు పనులు జరుగుతున్న ప్రాంతాన్ని తనిఖీ చేశారు. సెంట్రల్ బోలె వార్డు జరుగుతున్న ప్రాంతాల్లో వున్న యు.జి.డి.మ్యాన్ హోల్స్ పూడ కుండా వాటి ఎత్తు పెంచి రోడ్డు లెవెల్ కు నిర్మించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు సాయంత్రం వైసీపీ కార్యాలయంలో కొరముట్ల యూత్ సభ్యులు, కొరముట్ల శేఖర్,రాజేంద్ర,రాజగోపాల్,సర్పంచ్ వినోద్,ఎంపీటీసీ జనార్దన్ రాజు, ఆధ్వర్యంలో ముద్రింపబడిన నూతన సంవత్సర క్యాలెండర్లు, అలాగే అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, జర్నలిస్టు బండాత్మకూరు సుదర్శన్ శర్మ సంధ్యావందనం క్యాలెండర్లును ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ద్వజారెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ,ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,నాగులు నాయుడు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 2024 కాంగ్రెస్‌కు ఉజ్వల భవిష్యత్తు : - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం 2024లో కాంగ్రెస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 10 ఏళ్ల అరణ్యవాసం ముగిసిందని, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అన్ని విధాలుగా వైఫల్యం చెందిందని, రూ.115 లక్షల కోట్లు అప్పు చేసి దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు పరం చేసిందని, వంటగ్యాస్, డీజల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన చెందారు. నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తోందని, పార్లమెంటును కాపాడలేని బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఏమీ కాపాడుతుందని తులసిరెడ్డి ప్రశ్నించారు. విభజన హామీలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, రాష్ట్రానికి తీరని అన్యాయం, ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. అలాగే వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని, రూ. 8 లక్షల కోట్ల మేర అప్పు చేసిందని ఆరోపించారు. మద్యం, అవినీతి, అరాచక, డ్రగ్స్, గంజాయి, బూతుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిందని వైకాపా ప్రభుత్వ పాలన పట్ల తులసిరెడ్డి మండిపడ్డారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, ఎర్రమట్టి, బియ్యం మాఫియాలు రాష్ట్రంలో స్వైర విహారం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, అమర్నాథరెడ్డి, బద్రీ, రాఘవయ్య తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు అర్ధనగ్నంగా మోకాళ్లపై నిరసన



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కాంట్రాక్ట్- ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలనీ అర్ధనగ్నంగా మోకాళ్లపై నిల్చుని 6వ రోజు నిరసన మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం)ఆదివారం నాడు మున్సిపల్ కాంట్రాక్ట్- ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి- సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్లు పరిష్కారం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మున్సిపల్ మస్టర్ పాయింట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గత 6 రోజులుగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర వ్యాప్త సమ్మె లో భాగంగా జమ్మలమడుగు లో మస్టర్ పాయింట్ వద్ద వినూత్న అర్ధ నగ్నంగా నిరసన ధర్నా చేశారు. ఈ నిరసన సమ్మెకు సంఘీభావంగా సిపిఎం పార్టీ నూతన పట్టణ కార్యదర్శి ఏసుదాస్, పార్టీ సభ్యుడు వినయ్ కుమార్ సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి.విజయ్ ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏసుదాస్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని నామమాత్రపు వేతనాలతో ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని, కార్మికులకు ఒక పే స్కేలు , డిఏ , ఇంటి అద్దె, గ్రాడ్యుటి, పెన్షన్ లేదని 5-6 ఏళ్లకు పెంచే అరకొర వేతనం తప్ప ఎటువంటి ఎదుగు బొదుగులేని బానిస బతుకులు బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 8, 9 పి ఆర్ సి ల ప్రకారం కనీస వేతనం 3,900/-, 6,700/- అమలు చేశారని, 2014లో ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి చెల్లించిన సందర్భంలో మున్సిపల్ కార్మికులకు కూడా 1,600/- పెంచారని, 2013లో పిఆర్సి వేతనాలు మధ్యంతర భృతి కరువు భత్యం, హెచ్ఆర్ఏ అమలు చేసేందుకు 1615 ను జారీ చేశారని దీనిని సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని, గత ప్రభుత్వం 10వ ప్రకారం 13,000/- చెల్లించవలసి ఉండగా 12,000/- మాత్రమే వేతనం ఇచ్చారని, ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 11వ పిఆర్సి ప్రకారం 20,000/- చెల్లించవలసి ఉండగా 5,000/- తగ్గించి 15,000/- రూపాయలు మాత్రమే చెల్లిస్తూ కార్మికులను నిలువునా ముంచిందని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 నెలల్లో కాంట్రాక్ట్ -ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ప్రతిపక్షనేతగా అసెంబ్లీ సాక్షిగా పాదయాత్రలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఈనెల 21న 114వ జీవో ద్వారా 10,117 మంది కాంట్రాక్టు -ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్నట్టు ప్రకటించారని అందులో ఒక్క మున్సిపల్ కార్మికుడు కూడా లేరని తమను ఆప్కాస్ అనే బానిస వ్యవస్థలోకి నెట్టి పర్మినెంట్ కు అర్హులు కాదంటున్నారని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు కమిటీ సభ్యులు నాగన్న కోశాధికారి శివన్న ,చెన్నయ్య. గ్రేస్ అమ్మ. పట్టణ పారిశుధ్య కార్మికులు. అందరూ పాల్గొన్నారు

# సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**మైదుకూరు మేజర్ న్యూస్ :** జనవరి 3న జరిగే మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని మైదుకూరు పాత మున్సిపల్ ఆఫీసు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి.శివరామ్‌లుమాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి స్కిల్డ్,అన్ స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలని, డ్రైవర్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్లు, స్కూల్ స్విపర్లకు తదితరులకు హెల్త్ అలవెన్స్ అందివ్వాలని, కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని, కరోనా విపత్తులో పనిచేసే మరణిం చిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షలరూపాయలుచెల్లించాలని, పర్మి నెంట్ కార్మి కులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల వేతనం విడుదల చేయాలని, జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని, టైం స్కేల్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 30 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 సాంఘిక భద్రత కల్పించాలని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు యధావిధిగా కొన సాగించాలని 62 సంవత్సరాలు నుండి రిటైర్మెంట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు చెల్లించాలనితదితరడిమాండ్లపై సమ్మె నిర్వహిస్తు న్నట్లువారుతెలిపారు.ఈకార్యక్రమంలో బి.కే.యం. యునాయకులుఎస్. షావలి, మైదుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, అధ్యక్షులుగవ్వలవెంకటసుబ్బయ్య మైదు కూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆది నారాయణ,బండిరాజా,దాసరిసతీష్,సాయి, కళ్యాణ్, మహేంద్ర, హరి, కుమార్, సత్యరాజ్, బాలు, జర్నీయ, చెండ్రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# 3న పింఛన్ పంపిణీ కార్యక్రమం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని లింగాల ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ పెన్షన్ దారులకు మరియు ప్రజలకు తెలియజేయడం ఏమనగా 2024 జనవరి 1వ తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమము జరుగబడదు. ఎందుకనగా ఈ 2024 సంవత్సరానికి సంబంధించిన పెన్షన్ పెంపు జరిగినందు వలన ఈ సంవత్సరం జనవరి 1వ తేదీ ఇవ్వాల్సిన కొత్త పెన్షన్లు మరియు సాధారణ పెన్షన్లు అన్నీ కూడా కలిపి జనవరి 3 వ తేదీ 2024 నందు పెన్షన్ పంపిణీ జరగబడును. ఆయన ప్రజలకు తెలియజేస్తున్నారు.



# విగ్రహ ఆవిష్కరణకు పలువురిని కలసి ఆహ్వానం

### -జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 7వ తేదీ న అనంతపురంలో స్వాతంత్ర్య సమర యోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంకు కడప నగరంలో పలువురిని కలిసి ఆహ్వాన పత్రాలను అందజేసినట్లు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప నగరంలో వైయస్సార్ ప్రెస్ క్లబ్ నందు రేనాటి చంద్రుడు అయినటువంటి ఉయ్యాలవాడ బుడ్డా వెంగల్ రెడ్డి 123వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు ఎల్. విజయభాస్కర్ రెడ్డి, ఎం. రామభూపాల్ రెడ్డిలు పలువురి రెడ్డి బంధువులను కలిసి, ఈనెల 7వ తేదీన అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నందు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ప్రతిష్టకు హాజరుకావాలని ఆహ్వాన పత్రాలు అందజేసినట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. నంది పురస్కార గ్రహీత వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు, యోగివేమన విశ్వవిద్యాలయ పాలకమండ సభ్యులు అయినటువంటి మూల మల్లికార్జునరెడ్డి ని, నగర మున్సిపాలిటీ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ మొరంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,ఆమ్ ఆఫ్ ది పార్టీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి లను కలిసి విగ్రహ ఆవిష్కరణకు రావాలని ఆహ్వానించారు. ఈ మల్లికార్జున్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నకు హాజరవుతానని రెడ్డి సంఘం ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య నుండి ప్రొద్దుటూరుకు చేరిన అక్షింతలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఎన్నో సంవత్సరాల నుంచి అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం హిందూ బంధువుల కళ అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి అయి జనవరి 22 వ తేదీ 2024 విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న శుభ సందర్భంగా అయోధ్య రామ తీర్థ ట్రస్ట్ వారు దేశమంతా అన్ని గ్రామాల్లో ప్రతి హిందూ కుటుంబానికి అయోధ్యలో పూజించిన అక్షింతలు అందజేయాలని సంకల్పించారు ఇందులో భాగంగా ప్రొద్దుటూరు కి అయోధ్య నుండి అక్షింతలు చేరుకున్నాయి ఈ అక్షింతలను జనవరి 1 తేదీ 2024 అనగా రేపు సోమవారం నుండి విశ్వహిందూ పరిషత్ మరియు ఆర్ఎస్ఎస్ కుల సంఘాలు రామభక్తులు అందరూ వారి వారి ఏరియాల్లో ప్రతి హిందూ కుటుంబానికి అక్షింతలు రాముల వారి ఫోటో అందజేసే కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో రామేశ్వరం దేవాలయాల నుంచి వసంతపేట గాంధీ రోడ్ టీవీ రోడ్ మీదుగా శివాలయం సర్కిల్ వరకు బైక్ ర్యాలీ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**అట్లూరు, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అట్లూరు ఎస్సై కె సి.రాజు వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణం మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపడం చేయరాదని స్పష్టం చేశారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా కేక్ కటింగ్ తదితర పనులు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే డ్రంకన్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తామని ఎస్సై కెసి.రాజు వివరించారు. నూతన సంవత్సర వేడుకలు తమ కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని కోరారు.



# మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఆర్ధిక సహాయం చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఏజెన్సీ నుంచి సకాలంలో జీతాలు రాక ఇబ్బంది పడుతున్నాడంతో కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే తన దైన శైలిలో స్పందిచారు. జీతాలు పెంచాలన్న తమ డిమాండ్ల సాధనకోసం ఆందోళనలో కూర్చున్న కార్మికులకు తన సొంత నిధులతో ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఎమ్మెల్యే మాట విని తిరిగి విధుల్లోకి వచ్చిన కార్మికులకు, నష్టపోయిన నాలుగురోజుల పనిదినాల వేతనాన్ని ఎమ్మెల్యే చెల్లించేందుకు సిద్ధమయ్యారు. అలాగే ప్రభుత్వం కార్మికులకు వేతనాలు పెంచేంతవరకు ప్రతినెల మూడు వేల రూపాయలు అదనంగా తన సొంత నిధుల నుంచి చెల్లిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రభుత్వం కార్మికులకు వేతనం పెంచేంతవరకు తన సహాయం అందిస్తానని, వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి తన ఆర్థిక సహాయం మూడు వేల రూపాయలను అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో కూడా గోపవరం పంచాయతీ శానిటరీ వర్కర్లు, గతంలో కూడా ప్రొద్దుటూరు మున్సిపాల్ కార్మికులు, జిల్లా ఆస్పత్రిలోని కార్మికులకు ఇదే తరహాలో ఆర్థిక సాయం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేస్తున్నారు. కార్మికుల సమస్య పట్ల న్యాయమైన డిమాండ్ పట్ల తాను సానుకూలంగా ఉన్నారని అయితే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని పెంచడానికి కొంత సమయం అర్థమే పడుతుందన్నారు. అలాగే



అంగన్వాడీ కార్యకర్తల విషయంలో కూడా వారి డిమాండ్ల పరిష్కారం కావాలని జీతాలు పెరిగి వారు కూడా మిగిలిన వారిలాగే ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు మున్సిపాల్టీలో పనిచేసే 43 మంది అవుట్ సోర్సింగ్ పబ్లిక్ హెల్త్ వర్కర్లకు నాలుగు రోజుల దిన వేతనం మూడు వేలు, అలాగే 39 మంది క్లాప్ డ్రైవర్లకు నాలుగు నెలల వేతనం, ఆందోళన కారణంగా నష్టపోయిన దిన వేతనాన్ని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. సుమారు 18లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కమీషనర్ వెంకట రమణ, కౌన్సిలర్లు వరికూటి ఓబుళ రెడ్డి, జిలానీ, కమాల్, నాగరాజు, వైసిపి రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బుడ్డా వెంగళరెడ్డి విగ్రహ ప్రతిష్ఠకై కృషిచేద్దాం

### -వర్ధంతి సభలో వక్తలు



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** రేనాటి చంద్రుడు, అభినవ దానకర్ణుడిగా పేరొందిన బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాన్ని కడప నగరంలో ప్రతిష్ఠించేందుకు కృషి చేద్దామని వక్తలు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఆయన 123వ వర్ధంతి సందర్బంగా ఆదివారం స్థానిక వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ అంశంపై పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా మున్సిపల్ మాజీ చైర్మన్ హరీంద్రనాథ్ మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకునే మానవత్వానికి నిదర్శనమైన, స్ఫూర్తిదాయకమైన కీర్తికి శాశ్వతత్వం కల్పిద్దామన్నారు. ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కపూట తల్లిదండ్రులకు అన్నం పెట్టడమే బరువుగా భావిస్తున్న ఈ కాలంలో మహాదాత బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వ స్ఫూర్తిని ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా మానవతా విలువలను ప్రతిష్ఠించినట్లు అవుతుందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెంగళరెడ్డి దాతృత్వం గురించి విస్తృత ప్రచారం చేయాలని, భావితరాలకు అవగాహన కల్పించాలని కోరారు. రైతు నాయకుడు దేవగుడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ఈ సందర్బంగా విగ్రహం కోసం తనవంతుగా రూ. లక్ష విరాళం ప్రకటించారు. గోదావరి ప్రాంత వాసులు అక్కడి దాత డొక్కా సీతమ్మ గురించి విస్తృతంగా ప్రచారం చేసి విగ్రహాలను స్థాపించడం గమనించాలన్నారు. ఇంటాక్ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ మానస కె. చిన్నపరెడ్డి మాట్లాడుతూ వెంగళరెడ్డి విగ్రహ ప్రతిష్ఠకు నగర కార్పొరేటర్లు పూనుకోవాలని, మనలాంటి వారంతా బలమైన గళం వినిపించాలని సూచించారు. ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి మట్లాడుతూ ఈ కార్యక్రమానికి తనవంతు సహకారం తప్పక ఉంటుందన్నారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ మోరంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అధికారభాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, మానవతా సంస్థ ప్రతినిధి డాక్టర్ రామాంజులరెడ్డిలు కూడా మాట్లాడారు. ఈ సందర్బంగా బుడ్డా వెంగళరెడ్డిపై అజీజ్, పాత్రికేయుడు ఫణి రచించిన పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాజన రాజ్యం పార్టీ అధ్యక్షులు సంగటి మనోహర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, లోక్‌సత్తా నాయకులు దేవర శ్రీకృష్ణ, ప్రముఖ కథా రచయిత పాలగిరి విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట వైసీపీ అభ్యర్ధిగా మేడా మల్లికార్జున రెడ్డి ఖరారు!



**సిద్దవటం మేజర్ న్యూస్:** రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి దాదాపు ఖరారు చేస్తూ బరిలోకి దింపనున్నట్లు సమాచారం. అయితే వీరబల్లె కు చెందిన గాలివీటి మదన్ రెడ్డి (విజయసాగర్ రెడ్డి) టిక్కెట్ కోసం ప్రయత్నాలు కొనసాగించారు. అలాగే జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఆకేపాటి, అమర్నాథ్ రెడ్డి కూడా టికెట్ కోసం ప్రయత్నించినట్లు తెలిసింది. జెడ్పీ ఛైర్మెన్ ను మరో జిల్లాకు ఇంచార్జిగా నియమించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఆర్థిక బలం కలిగిన మేడా మల్లికార్జున రెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలిసింది. అయితే మేడా మల్లికార్జున రెడ్డి సోదరుడు, ప్రముఖ అంతఃరాష్ట్రాల కాంట్రాక్టర్ మేడా రఘునాథరెడ్డి పేరును కొంతమంది తెరపైకి తీసుకొని రావడంతో రఘునాథరెడ్డి తన అన్నకే టికెట్ కావాలని అధిష్టానానికి స్పష్టం చేసినట్లు సమాచారం. మేడా మల్లికార్జున రెడ్డికే టికెట్ ఇవ్వాలని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే మేడా మల్లికార్జున రెడ్డి మాత్రం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వాలంటీర్లకు వస్త్రాల బ్యాగులు నియోజకవర్గ వ్యాప్తంగా తన కంపెనీ పేరిట సంక్రాంతి కానుకగా అందజేశారు. అలాగే గ్రామ, మండల, నియోజకవర్గ ప్రథమ, ద్వితీయ, తృతీయ నేతలతో సంప్రదింపులు చేస్తూ వారందరితో తిరిగి తనకు మద్దతు నివ్వాలని గతంలో ఏదైనా పొరపాట్లు జరిగి ఉంటే అన్నీ మరచిపోయి కలిసికట్టుగా నిలవాలని అభ్యర్థిస్తూ కొంతమందిని సంతృప్తి పరిచారు. వర్గాలు, ఆధిపత్యపోరు విడనాడి అందరూ కలిసి పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ని పలు కార్యక్రమాలకు ఆహ్వానించి ఆయనను వెంటబెట్టుకొని పర్యటనలు కూడా చేశారు. అమర్నాథ్ రెడ్డి కూడా మేడా మల్లికార్జున రెడ్డితో కలిసి ఇరువురు సమైక్యంగా పర్యటనలు చేశారు. మేడాకు పార్టీ అధిష్టానం టికెట్ పై గట్టి హామీ ఇవ్వకపోతే పర్యటనలు చేయరు కదా అంటూ వైసీపీ శ్రేణులు కూడా చర్చించుకున్నారు. మరో రెండు మూడు రోజుల్లో అధిష్టానం రాజంపేట వైసీపీ అభ్యర్థిగా మేడా మల్లికార్జున రెడ్డిని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బి. కొత్తకోట ఆర్టీసీ డిపోను వెంటనే పునః ప్రారంభించాలి

**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి. కొత్తకోట ఆర్టీసీ డిపోను పునః ప్రారంభిం చాలని పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయ కులు, ఆదివారం డిమాండ్ చేశారు. లాభాల బాటలో నడుస్తున్న




బి.కొత్తకోట ఆర్టీసీ డిపోను నష్టాల సాకుతో మూసివేసి నేటికి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రతి ఏటా నిర్వహించే నిరసనలో భాగంగా, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి, ఎమ్మార్పీఎస్, బాస్,ఏఐటియుసి తదితర పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, ఆదివారం ఉదయం స్థానిక జ్యోతి బస్టాండులో వినూత్న పద్ధతిలో 17 సంవత్సరాల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డిపో మూసివేత సందర్భంగా ఆనాడు పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి 15 రోజులు పాటు నిర్వహించిన ఆందోళనల కార్యక్రమాల వార్తలను ప్రచురించిన వివిధ పత్రికల క్లిప్పింగ్స్ తో కూడిన బ్యానర్ ను ప్రదర్శించి, ఆర్టీసీ బస్సు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. బి.కొత్తకోట పట్టణానికి చీకటి రోజనే తెలిసే విధంగా నల్ల జెండాలు,చొక్కాలను ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.కృష్ణప్ప, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.పర్వీన్ తాజ్, సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భవాని వెంకటేష్, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) జిల్లా నాయకులు సచిన్, ఏఐటియుసి నాయకులు ఎస్.సలీం బాషా,జి.రఘునాథ్ మాట్లాడుతూ.బి.కొత్తకోట ఆర్టీసీ డిపోలే నందున పరిసర గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బి.కొత్తకోట పట్టణం మేజర్ పంచాయతీ నుండి నగర పంచాయతీగా మార్పు చేసిన రాష్ట్ర ప్రభుత్వం, నియోజకవర్గంలోనే అతి పెద్ద జనాభా కలిగిన పట్టణంలో ఆర్టీసీ డిపోను ప్రారంభించకపోవడం దురదృష్టకం మన్నారు. ఎన్నికలకు ఇక మూడు నెలలు మాత్రమే అవకాశం ఉందని,ఈ లోపునైనా డిపోను మంజూరు చేయించి పున ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ నాయకులు ఎం. అశ్రఫ్ అల్లి, ఎస్.తంబయ్య శెట్టి, గంగులప్ప,పి.నారయణస్వామి,పి.మంజునాథ్ లు, టిడిపి నాయకులు పద్మనాభం,ఎం.శంకర, చంద్రశేఖర్,బండి.రమణ, షఫీవుల్లా లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్, బోయ. నారాయణస్వామి, ఏఐటీయూసీ నాయకులు ఎస్.గంగులప్ప,రియాజ్, ఉత్తన్న, పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల్లో అలుపెరగని పోరాటం

### ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం – జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విద్యార్థి ఉద్యమ వేగు చుక్క భారత విద్యార్థి ఫెడరేషన్(%ూఖీ×%) 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల మండలంలోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల వద్ద జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.భారత విద్యారి ధఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)1970 అధ్య యనం పోరాటం నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలుగా ఆవిర్భవించింది. అప్పటి నుండి ఇప్పటి వరకు విద్యారంగా సమస్యల పరిస్కారం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజ యాలు సాధించింది. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాగానే దేశంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు లక్ష్యంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 విధానాన్ని తీసుకొచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయకరణ చేసే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తోంది. అంతేగాక శాస్త్రీయ విద్యతో ముందుకు వెళ్లకుండా అశాస్త్రీయ విద్యా విధానంతో మూఢత్వాన్ని అంధ విశ్వాసాలను పెంచి పోషించి సమాజాన్ని వెనక్కు నెట్టే ప్రయత్నం బిజెపి చేస్తుంది. విద్యలోకిమతాన్ని చొప్పించి విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని పూనుకుంది. విద్యార్థుల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొట్టి మత ఘర్షణలు సృష్టించి భయాందోళన వాతావరణాన్ని ప్రేరే పిస్తుంది. అందరికి నాణ్యమైన విద్య ఉపాధి అందేంతవరకు పేద మధ్యతరగతి విద్యా ర్థులు విద్యకు దూరం కాకుండాప్రభుత్వ విద్యా రంగంబ లోపేతం చేసేంత వరకు నిరం తరం ఎస్.ఎఫ్.ఐ విద్యా ర్థుల పక్షాన నిలబడి విద్యార్థులకు అండగా నిలబడి గల్లీ నుండి ఢిల్లీ వరకు వీరోచిత పోరాటాలు నిర్వహి స్తుందిఅని అన్నారు. ఈకార్య క్రమంలో ఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్య క్షులు మనోజ్, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు విజయభాస్కర్, సుబ్బయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే కోడూరు మండలంలో శెట్టిగుంట పంచాయతీలోని యానాదిపల్లి అరుంధతి వాడకు చెందిన గ్రామ యువతకు క్రికెట్ కిట్లు కొనుక్కోవడానికి ,రైల్వే కోడూరు ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి 20,000 వేల రూపాయలు నగదును అందించి, తన విశాల హృదయాన్ని చాటు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ క్రీడలును ప్రోత్సహించాలని సూచించారు.ఇక్కడ అందరూ చక్కగా క్రీడలును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తుకు గ్యారెంటీ నాలుగో డివిజన్ బుడ్డాయిపల్లిలో టిడిపి జనసేన ప్రచారం

**కడప బ్యూరో మేజర్ న్యూస్:**కడప నగరంలో బుడ్డాయిపల్లి నాలుగో డివిజన్ లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటి తిరిగి తెలుగుదేశం పార్టీ పెట్టిన మేనిఫెస్టో పథకాలు మేము గ్యారెంటీగా అమలు చేస్తామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి మరియు సుంకర శ్రీనివాస్ అన్నారు. నాలుగో డివిజన్ లో తిరుగుతుంటే ప్రజలే దగ్గరికి వచ్చి మనకు సరియైన రోడ్లు కాలువలు చేయలేదు అప్పుడు ఎన్నికల్లో వచ్చిన మేయర్ సురేష్ బాబు గానీ అంజాద్ బాషా గాని ఇంతవరకు ఇక్కడికి వచ్చి అడిగినరోజే లేదు అని చెప్పడం జరిగింది. ఆ ప్రజలే చంద్రబాబునే గ్యారెంటీ అని అక్కడ వచ్చిన ప్రచారంలో టిడిపి నాయకులని అంటున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న వికలాంగుల పింఛన్ ని కూడా తొలగించడం జరిగింది. అందుకే టిడిపి జనసేన ఇద్దరు కలిసి ప్రజల్లోకి వచ్చి ప్రతి ఒక్కరిని టిడిపికి ఓటు వేసి జగన్ ను గద్దె దింపి చంద్రబాబు నాయుడు ని కుర్చీలో కూర్చోబెట్టండి అప్పుడు చూడండి మన ప్రభుత్వం ఏం చేస్తుందో ఏమో హామీలు ఇచ్చిన ఆ పథకాలు చేస్తుందో మీరే గమనిస్తారని ప్రజల్లో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మాధవి రెడ్డి మరియు శ్రీనివాసులు రెడ్డి సుంకర శ్రీనివాస్ ప్రజల్లోకి తీసుకొని వెళ్తున్నారు. అక్కడ ఉన్న ప్రజలే అంటున్నారు మీరు ఏమి తిరిగే అవసరం లేదు వచ్చేది టిడిపి ప్రభుత్వమే ఎందుకంటే చూసేసినాము ఈ ప్రభుత్వంలో ఎంత చేసినారో ఏం చేయలేదు అన్ని చూసేసాము ఇప్పుడు ప్రజల్లో ఉంది మార్పు తెచ్చేది అది తెస్తాము మేము కూడా అందరికీ చెప్తామని అక్కడున్న ప్రజలు నియోజవర్గ ఇన్చార్జి మాధవి రెడ్డికి శ్రీనివాస్ రెడ్డికి చెప్పడం జరిగింది, ఎందుకంటే స్వయంగా ప్రజలే చెప్తున్నారు తెలంగాణ దెబ్బ ఆంధ్రపైన పడింది ఇక్కడ కూడా మార్పు వస్తుంది అని ఒకరికి ఒకరు చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# నవరత్నాలు కాదు., నవ మోసాలు..

### -జగన్ రెడ్డి ఎన్నికల హామీలపై ధ్వజమెత్తిన బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గొప్పగా చెప్పు కుంటూ డప్పు కొట్టుకొంటున్న నవరత్న సంక్షేమ పథకాలు అన్నీ ఒట్టి బూటకమని, అవి రాష్ట్ర ప్రజానీకాన్ని నిలువునా మోసం చేసే నవ మోసాలని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు గ అన్నారు.లిజగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు, వాటి అమలుపై బత్యాల ఆదివారం నాడు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్లో ఉన్న టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో పుస్తకం ఆవిష్కరించారు.లిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలులో కనీసం 15 శాతం కూడా అమలుకు నోచుకోలేదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు జగన్ రెడ్డి వివిధ హామీలను గుప్పించారని, అలాగే నిరుద్యోగ యువత నుంచి ఉద్యోగులు, పెన్షనర్లు, సామాన్య ప్రజలకు అనేక హామీలు గుప్పించారని తెలిపారు. వాటి అమలులో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలు జగన్ రెడ్డి రద్దుచేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి ఆయా వర్గాల వారికి పూర్తిగా అన్యాయం చేశారని అన్నారు.లినిరుద్యోగులకు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, అంగన్వాడీలకు తెలంగాణ కన్నా వేయి రూపాయలు అదనంగా వేతనం, మద్య నిషేధం, రైతులకు ఉచిత విద్యుత్, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు వంటి అనేక హామీలు నీటి మీద రాతల్లా జగన్ రెడ్డి మోసం చేశారని విమర్శించారు.లిరాజంపేట ప్రాంతంలో హామీల విషయానికొస్తే ప్రతి పార్లమెంటును జిల్లా చేస్తామని హామీ ఇచ్చి జిల్లా కేంద్రం రాయచోటికి తరలివెళ్లేలా చేశారని, వైద్య కళాశాల మదనపల్లెకు తరలిపోయిందని, అన్నమయ్య డ్యామ్ తెగిపోయి నేటికీ రెండేళ్లు పూర్తి అయినప్పటికీ నిర్మాణానికి నోచుకోలేదని, వరద బాధితులకు నేటికీ పూర్తి సహకారం అందలేదని తెలిపారు.లిఇలా ఏ ఒక్క ప్రాంతంలో గానీ, ఏ ఒక్క వర్గానికి గానీ జగన్ రెడ్డి ఇచ్చిన




హామీలు 15 శాతం కూడా నెరవేర్చలేదని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రాన్ని తామేదో ఉద్ధరించామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు.లితప్పుడు లెక్కలు చూపి ప్రజలను మోసం చేయాలనుకుంటే ప్రజలే వైసిపి పార్టీని, ప్రభుత్వాన్ని తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాడిలో గాయపడిన బిజెపి నేతకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకల చెరువు మండలం బురకాయలకోటకు చెందిన బిజెపి సీనియర్ నేత గోపాల్ రెడ్డి పై జరిగినటువంటి అల్లరి మూకల దాడిలో తీవ్రంగా గాయపడిన ఆయన మదనపల్లి జిల్లా హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న గోపాల్ రెడ్డిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఏవి లక్ష్మీదేవమ్మ పరామ ర్శించి ధైర్యంగా ఉండు అండగా మేముం టాం అని ఆయనకు వారి కుటుంబ సభ్యుల కు ధైర్యం నింపారు.



# ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్



**అట్లూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ ఆద్వర్యంలో అట్లూరు మండలం సోమేశ్వరపురం నందు అన్ని విభాగాల వైద్య నిపుణులచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 370 మంది రోగులను పరీక్షించడం జరిగింది. 180 మందికి షుగర్ మరియు బిపి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎముకలు కీళ్లు, చిన్న పిల్లలు, ప్రసూతి విభాగ, డెంటల్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, కంటి, ఫిజియోథెరపీ వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ కొత్తపు లోకేశ్వరి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో కొత్తపు మునిరెడ్డి, పేర్ల పార్థసారథి రెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, పాములు బాలిరెడ్డి, బీరం జయరామిరెడ్డి, చెరుకూరి రవికుమార్, ప్రహ్లాద రెడ్డి, మొదలగు ముఖ్యులు పాల్గొని డాక్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గం మారుమూల ప్రాంత పేద ప్రజలకు ఉచితవైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు ఉచిత వైద్యము అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇందుకు సహకరించిన కొత్తపు మునిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఈతల పోటీల్లో ఎగ్జిక్యూటివ్ హెల్త్ క్లబ్ మెంబర్స్ ప్రతిభ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఎగ్జిక్యూటివ్ హెల్త్ క్లబ్ మెంబర్స్ రాజసింహ రాజశేఖర్, డాక్టర్ మైరెడ్డి. గతవారం గుంటూరులో అలాగే విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి హెల్త్ క్లబ్ ఈతల పోటీల నందు పాల్గొని ఈతల పోటీలలో సత్తా చాటారు. బంగారు, రజక, కాంస్య పథకాలు సాధించిన వారికి ఆదివారం ఉదయం ఎగ్జిక్యూటివ్ హెల్త్ క్లబ్ నందు ఆ క్లబ్ మెంబర్స్ వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన డాక్టర్ మైరెడ్డి, రాజసింహ రాజశేఖర్ మాట్లాడుతూ తమను ఎంతగానో ప్రోత్సహించి ఇక్కడ ఎగ్జిక్యూటివ్ హెల్త్ క్లబ్ నందు ఈతల పోటీలకు శిక్షణ ఇచ్చిన శిక్షకునికి తాము కృతజ్ఞులమని అన్నారు. మనిషి ఆరోగ్యంగాఉండటానికిశరీరంలోని అన్ని అవయవాలు సరిగా పనిచేయాలని, అందుకోసం వ్యాయామం తప్పక చేయాలని అలాంటి వ్యాయామాలలో ఈత సాధనఒకబ్రహ్మాండమైన వ్యాయామంగా వారు అభివర్ణిస్తూ, రానున్న రోజుల్లో మరిన్ని పోటీలలో పాల్గొని ప్రొద్దుటూరుకు పేరు ప్రఖ్యాతలు తెస్తామని హామీ ఇచ్చారు. ఎగ్జిక్యూటివ్‌హెల్త్‌క్లబ్‌చైర్మన్‌రమణారెడ్డి, కొత్తపల్లి పంచాయతీసర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, 13వ వార్డు మెంబర్ యువనేత కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పలువురు ఎగ్జిక్యూటివ్ హెల్త్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తున్న వైకాపా ప్రభుత్వం

- మదనపల్లె నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశాం
- బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నవాజ్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బాధిత కుటుంబాలకు వైఎస్సార్సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పదిమంది బాధిత కుటుంబ సభ్యులకు ఎనిమిది లక్షల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవత్వంతో ఆయా కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇది ఆ కుటుంబాలను పూర్తిగా ఆదుకోవడం కాదన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ పి.ఎస్ గిరీషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో బసినికొండ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరి బాధితులుకు మరియు ఇతరులకు ఒక్కొక్కరికి లక్ష యాభై వేల రూపాయలు ప్రకారం జిల్లా కలెక్టర్ నిధుల నుండి అందిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సరం -2024 శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# సేవలకు, సహాయంకి బ్రాండ్ అంబాసిడర్ రూపానంద రెడ్డి ఫౌండేషన్



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అనుంపల్లి గ్రామానికి రూపానంద రెడ్డి తనయుడు సాయి వికాస్ రెడ్డి వచ్చి క్యాన్సర్‌తో బాధపడుతున్న మాదినేని చంద్రశేఖర్ కు 50వేల రూపాయలు ఇచ్చి గొప్ప మనసును చాటుకు న్నారు. రూపానంద రెడ్డి పేద ప్రజలకు సహాయం చేయడానికి ఎంతో ఉన్నతమైన ఆశయంతో ఏర్పాటుచేసిన రూపానందరెడ్డి ఫౌండేషన్ కోడూరు నియోజకవర్గంలో ఏ గ్రామములో పేదవారికి కష్టం వచ్చినా నేను న్నాను అని సహాయం చేసిన గొప్ప వ్యక్తి. రూపానంద రెడ్డి ఫౌండేషన్ పేరుతో ఏర్పాటైన ఆ సంస్థకు చైర్మన్గా వ్యవహరిస్తూ ఆయన కుమారుడు సాయి వికాస్ రెడ్డి ఎవరికైనా కష్టం ఉండాది అని తెలిస్తే వారే వారి కుటుంబాల దగ్గరికి వెళ్లి సహాయం చేయడం వారికున్న సంస్కారానికి మంచితనానికి నిదర్శనం దేవుడి మీద అమితమైన భక్తి భావం కలిగిన కుటుంబం ఎక్కడైనా దేవాలయాల నిర్మాణం జరిగిన తన దగ్గరకు సహాయం కోసం వచ్చిన ఎందరికో లక్షల్లో సహాయం చేసి దేవుని మీద ఉన్న భక్తిని చాటుకుంటున్నాడు . తన సంపాదించిన దాంట్లో అగ్ర భాగం ఈ విధంగా సహాయం చేయ డం ఒక రూపానంద రెడ్డి ఫౌండేషన్ కి మాత్రమే సాధ్యం అయినది. ఉచిత నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు నైపుణ్యం గల డాక్టర్లను పిలిపించి ప్రజ లకు సేవ చేయడం వారికి అనేక రకాల పరీక్షలు నిర్వహించి ఏవైనా ఆపరేషన్లు అవసరమైతే రూపానంద్ రెడ్డి ఫౌండేషన్ తరపున వాహనాలు సమకూర్చి హాస్పిటల్కు చేర్చి అక్కడ నుండి ఆపరేషన్ పూర్తయిన తర్వాత తిరిగి వారి స్వగ్రా మాలకు చేర్చే అంతవరకు ఆ కుటుంబంలోని ప్రతి సభ్యులు చాలా జాగ్రత్తగా చూసుకుంటారని అనేక సందర్భాలలో రుజువైనది. రూపానంద రెడ్డి అభిప్రాయం ప్రకారం తను రైల్వే కోడూరు నియోజకవర్గం లో పుట్టానని తనకు జన్మనిచ్చిన స్థలానికి సేవ చేసే అదృష్టం భగవంతుడు నాకు ఇచ్చాడని తను సంపాదించిన దాంట్లో కచ్చితంగా 10% ఖర్చు చేయాలని దూడంగా నిర్ణయించు కున్నానని ఆయన తెలియ జేశారు. మంచికి ,మానవత్వానికి ,నిజాయితీకి, పరోపకారానికి ,సేవకు ,మారుపేరుగా నిలుస్తూ అభినవ కర్ణుడిగా కీర్తించబడుతున్న తను రాజకీయాల్లోకి రావాలని ప్రజాసేవ చేయాలని నియోజక వర్గంలోని ప్రజలు కోరుకుంటున్నారు రాజకీయాలలో ఏ పార్టీకి సపోర్ట్ చేసిన కచ్చితంగా ఆ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని కోడూరు గెలుపు ఓటమిలో ముక్క రూపానంద రెడ్డిపైనే ఆధారపడి ఉన్నాయి అనడంలో ఎలాంటి సందే హము లేదు రూప నందా రెడ్డి గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో ఆయన కుమారుడు అలుపెరగని యోధునిలా కష్టపడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందాడు ఈ కార్యక్ర మంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి , ముక్కావారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్, రాజు గుంట సర్పంచ్, మాదినేని నరసయ్య, మాదినేనీ బాబు,దుగ్గననాగేశ్వరరావు,సుధాకర్ ,సాలవరమ నరాజు,గెద్దపెంచలయ్య ,కిరణ్ ,శ్రీనివాస్, ఈశ్వరయ్య జనసేన నాయకులు నరసింహ సుధీర్ పసల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది

- మైదుకూరు బిజెపి ఇంచార్జి మచునూరు సుబ్బరాయుడు



సమావేశంలో పాల్గొన్న అధికారులు బిజెపి నాయకులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందని మైదుకూరు భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాచునూరు సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం హమారా సంకల్ప్ వికషిత్ భారత్ (మనసంకల్పం అభివృద్ధి చెందిన భారతదేశం) అనే కార్యక్రమాన్ని దువ్వూరు సంజీవరెడ్డిపల్లె పంచాయతీలలో నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలును ప్రజలకు వివరించిన మైదుకూరు నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి మాచనూరు సుబ్బరాయుడు ప్రజలకువివరించారు. అనంతరంద్రోన్‌ద్వారా పంటలపై ఎరువులు పిచికారిపై డెమో ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎండివో జగదీశ్వర్ రెడ్డి, ఈవోపీఆర్డి శివ ప్రసాద్, ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ రోషిని, ఉపాధి హామీ ఏ పీ ఓ డాక్టర్ వసంత కుమార్, పంచాయతీ కార్యదర్శి గోసుల వీరారెడ్డి, వివిధ శాఖలఅధికారులుబీజేపీనాయకులు104సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలి

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** గడచిన సంవత్సరపు అనుభవాలు, జ్ఞాపకాలతో నూతన ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. నూతన ఏడాదిలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు తదితర అన్ని వర్గాలప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, అభివృద్ధి బాటలో నడవాలని ఆయన అభిలసించారు. భగవంతుడిదయ,ప్రజలసహకారంతో రాయచోటినియోజక వర్గంతో పాటు నూతన జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన మనసారా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీ ప్రజల జీవితాల్లో సరికొత్త కాంతులు రావాలి

- టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెల ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం -2024 ఏపీ ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు తీసుకు రావాలని టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెల అకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి,పంటలు సమృద్ధిగా పండి రాష్ట్రంలో సుభిక్ష పరిస్థితులు ఏర్పడాలన్నారు. అదే విధంగా ప్రజల ఆశీస్సులు,దేవుడు దీవెనలతో టిడిపి అధికారంలోకి రావాలని, తద్వారా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు పనిచేయాల న్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు అనుబంధ విభాగాలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు,రాష్ట్ర ప్రజలకు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమాజసేవ చేసే పౌరులుగా ఎదగాలి

- ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి
- ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో మొక్కలు నాటిన విధ్యార్థులు




**వేంపల్లె మేజర్‌న్యూస్:** సమాజసేవ చేసే మంచి పౌరులుగా ఎదగాలని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా విధ్యార్థులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగం వద్ద విద్యార్థులు మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మొక్కలు మానవాళిమనుగడకుఎంతోఉపయోగకరమనిపెద్దఎత్తునర్యాలీ నిర్వహించారు. డైరెక్టర్‌మాట్లాడుతూ విద్యార్థులు నాటిన మొక్కలు భవిష్యత్తులో వృక్షాలై, వాటి ద్వారా పుష్పాలు, పండ్లు ఉత్పత్తి అవుతాయని తెలిపారు. అలాగే భవిష్యత్తు తరాలకు కావాల్సిన మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

# నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ ఓ రసూల్‌ని ఘన సత్కారం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నీ మీద పడిన నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ ఓ రసూల్ ని శిరిడి సాయి ఫర్నిచర్ ఆఫీసు నందు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమే జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వి వరప్రసాద్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాయల్ కాపునాడు అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ అంబకపల్లి నారాయణస్వామి సన్మానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి శేఖర్ రెడ్డి ప్రశాంత్ చలపతి మైక్ భాష తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన అన్నదానం కార్యక్రమం..



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని రాజారెడ్డి వీధిలో అన్నదానం కార్యక్రమాన్ని సిఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిఆర్ఐ సునీల్ జయంత్ ఆధ్వర్యంలో ఫ్రాంక్లిన్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న శుభ సందర్భంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఐ దినేష్ కుమార్, పలువురు ప్రముఖులు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

– జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ ముక్రం చాన్



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ లోని ప్రజలకు తెలుగుదేశం జనసేన పార్టీకార్యకర్తలకు, అభిమానులకుశ్రేయోభి లాషులకు జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ ముక్రం చాన్ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి అంటే ప్రజలు ఎవరు ముఖ్య మంత్రి అయితే మన రాష్ట్రము అభివృద్ధి చెందుతుందో అలోచించి రాబోయే ఎన్నికలలో ఓటు వేయాలి అన్నారు జనసేన తెలుగు దేశం పార్టీ లు ఈ సంవత్సరములో అధికారం లోకి రావాలని ప్రజలు ఉద్యోగులు నిరుద్యోగులు సమస్య లు పరిష్కారం కావాలి అన్ని అన్నారు

# నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు



ఎస్సై మల్లికార్జున్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోనూతనసంవత్సర వేడుకల సందర్భంగా ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై. మల్లికార్జున రెడ్డి వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణం మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని తెలిపారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా కేక్ కటింగ్, తదితర పనులు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తామని యస్.ఐ, మల్లికార్జున రెడ్డి తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు తమ కుటుంబసభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

200 మందికి రోగులకు వైద్య పరీక్షలు – డాక్టర్ మోహన్ సిద్ధార్థ



**రామాపురం మేజర్‌న్యూస్ :** మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు చేసుకోవాలని డాక్టర్ మోహన్ సిద్ధార్థ అన్నారు. మండలంలోని గువ్వల చెరువు శ్రీ బాలాజీవిద్య కేతన్ హై స్కూల్ . నీలకంఠరావుపేట ఎంపీపీ ఉర్దూ పాఠశాలలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు మద్రాసు రాఘవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనవడు డాక్టర్ మోహన్ సిద్ధార్థ డాక్టర్ కావ్య లు కడప సిద్ధార్థ న్యూరో కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి ఈవిధ రకాల వ్యాధులకు సంబంధించిన వారికి చికిత్సలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ వైద్య పరీక్షల్లో మెదడు. వెన్నుపూస. నరములు బలహీనత. పక్షవతం. మూతి వంకర పోవడం. మూర్ఛ వ్యాధి. తలనొప్పి .నడుము నొప్పి లు . అరికాళ్ళుమంటలుకాళ్లులాగుట. నరాల బలహీనత .నిద్ర రానీ సమస్యలు. వివిధ రకాల సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించారు. మండలంలో పలు గ్రామాలలోత్వరలోఉచితవైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని గ్రామీణ పేద ప్రజలకు ఉచితవైద్య సేవలుఅందించాలనిఉద్దేశ ంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బండారు తిమ్మారెడ్డి రేఖం రామచంద్రయ్య రెడ్డి బాబు ముబారక్ సుబ్బయ్య శీను పాఠశాల యజమాన్యం రేహనుమా బేగం. దర్బార్ భాష శివయ్య రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

డ్రైనేజీ ప్రధాన కాలువ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.చెన్నూరులోని లక్ష్మీ నగర్ లో ఆదివారం వైసీపీ నాయకులతో కలిసి 45 లక్షల రూపాయలతో నిర్మించనున్న ప్రధాన డ్రైనేజీ కాలువ పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూరులోని లోతట్టు ప్రాంతాలైన లక్ష్మీ నగర్, సరస్వతి నగర్,యానాది కాలనీ, కొత్త గాంధీనగర్,బెస్త కాలనీలలో వర్షం వచ్చిందంటే చాలు వర్షపు నీరు కాలనీల చుట్టూ చేరి నీరు పోక అక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా పైనుండి వచ్చే డ్రైనేజీ వాటర్ కూడా చేరడంతో ఇక్కడి ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఎంపీ అవినాష్ రెడ్డి నిధుల నుండి 45 లక్షల రూపాయలతో రాజుల కాలనీ వద్ద నుండి సరస్వతి నగర్,లక్ష్మీ నగర్, యానాదికాలని,గాంధీనగర్ ల మీదుగా బెస్త కాలనీ ప్రధాన డ్రైనేజీకి కలపడం జరుగుతుందన్నారు.ఈ నీరంతా కూడా రామనపల్లి వంకలో కలిసి పోవడం జరుగుతుందని దీంతో వర్షం వస్తే లోతట్టు ప్రాంతాలైన ప్రజలకు ఇబ్బంది లేకుండా పోతుందన్నారు.ఇప్పటికే టెండర్ పూర్తయి టెండర్ను నీలం వెంకట సుబ్బారెడ్డి దక్కించుకోవడం జరిగిందన్నారు.ఆయన ఈ పనులను వేగవంతంగా చేసి పూర్తి చేయడం జరుగుతుందన్నారు.తద్వారా రాజుల కాలనీ, సరస్వతి నగర్, లక్ష్మీ నగర్ యానాది కాలనీ, గాంధీనగర్ ప్రజల డ్రైనేజీ సమస్యలు పరిష్కారం కావడం జరుగుతుందని ఆయన తెలియ జేశారు.అంతేకాకుండా మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని ఎక్కడ ఏ సమస్య లేకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ప్రజలకు ఏవైతే సమస్యలు తన దృష్టికి రావడం జరిగిందో వాటన్నిటిని కూడా తన సొంత నిధులను వేచించి పనులు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాల్లోకి వెళ్లేందుకు జెసిబి డోజర్లతో ట్రాక్టర్లతో కంపచెట్లు తొలగించడం,గుంతలపడ్డ రోడ్లను గుంతలుపూడ్చివేయడం,అదేవిధంగా స్మశానాలల్లో ఉన్న కంపచెట్లను తొలగించి రోడ్లు బాగు చేయడం లాంటి పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి,జెడ్పిటిసి ముదిరెడ్డి దిలీప్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, వైఎస్ ఆర్సిపి సీని యర్ నాయకులు పెడబల్లె జయభారత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ఎస్ఆర్,ఎర్ర సాని మోహన్‌రెడ్డి,సర్పంచులుసిద్దిగారి వెంకట సుబ్బయ్య,తుంగచంద్రశేఖర్‌యాదవ్,సొంట్టం నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి,ఎంపీటీసీలు నిరంజన్ రెడ్డి,రఘురాంరెడ్డి, చంద్ర,నీలం వెంకటసుబ్బారెడ్డి, అన్నమయ్య,టి.ఎన్ మహేశ్వర్ రెడ్డి,మైనార్టీ నాయకులు హస్రత్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో 70 కుటుంబాల చేరిక

అధికారంలోకి రాబోయేది టిడిపి ప్రభుత్వమే – టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఎనిమిదవ వార్డు బీసీ కాలనీలో టిడిపిలో 70 కుటుంబాలు చేరాయి చేరాయి ఆదివారం స్థానిక పట్టణంలోని జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు బిసి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదివిరాల భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో 70 కుటుంబాలను తెలుగుదేశం పార్టీలో కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని పార్టీపై విసిగిపోయి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు భూపేష్ రెడ్డి అన్నారు వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడరోడ్లుఅక్కడేడ్రైనేజీలు సరిగా లేవని పట్టణవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోలేదని ఆరోపించారు తెలుగుదేశం భూపేష్ రెడ్డి చేతుల మీదుగా కండువాలు వేసుకొని పార్టీలో చేరారు పార్టీలో చేరినవారు దాదా పీర్,అబ్దుల్ ఖాదర్, అల్లాబకాష్, భాష మోదిన్, సత్తార్, ఫక్రుద్దీన్, అమిద్దీన్, అబ్దుల్ సుకుర్, మస్తాన్ వల్లి, గైబు దాదా, ఇమామ్ హుస్సేన్, ఇమామ్ భాష, శిక్షావలి, షరీఫ్, రజాక్, ఖాజావలి, అబ్దుల్ రజాక్, సలీం, షాష, బూసి, విజయ్, ప్రకాశం, గుర్రప్ప, చౌడయ్య, రాక, రంజిత్, యశ్వంత్, మోహన్, రాజు, ఇసాక్, సురేంద్ర, చరణ్, అభిషేక్, జాన్ పాల్, పగులయ్య, స్వామి, శేఖర్, డేవిడ్, శివ, చంటి, నాగ ప్రసాద్, ప్రతాప్, ఎర్రన్న,కుమార్, నాగేంద్ర, వెంకటరమణ, పెద్దిరాజు, చిన్న రాజు, కుమార్,డేవిడ్, తదితర కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరినాయి. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పాత కొత్తకలయికతో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. స్టీల్ ప్లాంట్ ను కడతానని చెప్పి అపద్ధ హామీలతో అధికారంలో వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దింపాలని కోరారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని నన్ను ఎమ్మెల్యేగాగెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్రకార్యదర్శిరమణారెడ్డి, జమ్మల మడుగు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి,బాలపుల్లారెడ్డి,శంకర్,మహేంద్ర, బికారి, రామచంద్ర,దేవమ్మ,బుజ్జి,హరి,కృష్ణమూర్తి, మల్లికార్జున, ఫిలిప్, తెలుగుదేశంనాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు

# తిరుమల పాదయాత్రకు టిడిపి శ్రేణులు సంఘీభావం

– టిడిపి అధికారంలోకి రావాలంటూ..పులివెందుల–తిరుమలకు పాదయాత్ర



**వేంపల్లె మేజర్ న్యూస్:** టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి చేపట్టిన తిరుమల పాదయాత్రకు వేంపల్లె టిడిపి శ్రేణులు సంఘీభావం తెలిపారు. ఆదివారం పాదయాత్రగా వేంపల్లెకు చేరుకున్న ఎమ్మెల్సీ సతిమణి ఉమాదేవి, కుమారుడు మణికంఠరెడ్డిలను టిడిపి యువనేతలు పోతిరెడ్డి శివ, మహమ్మద్, వేమా కుమార్ లు కలిసి సంఘీభావం వ్యక్తం చేశారు. అలాగే పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ నుంచి కుమ్మరాంపల్లి గ్రామం వరకు వారివెంట నడిచారు. ఈ సందర్భంగా టిడిపి యువనేతలు మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గెలుపొందిన రామగోపాల్‌రెడ్డి, అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోటిడిపి ఘన విజయం సాధించి, అధికారంలోకి రావాలంటూ.. పులివెందుల–తిరుమలకు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతిఏటాజాబ్ క్యాలండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తామని యువతను నమ్మించి మోసం చేసిన వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు నిరుద్యోగ యువత సిద్ధంగా ఉంద న్నారు.తెలుగుదేశం పార్టీతోనేరాష్ట్రప్రగతి,అభ్యున్నతిసాధ్యమని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలోపిపిచెంద్రాయుడు, భాను కిరణ్,రెడ్డయ్యతదితరటిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు జయచంద్రారెడ్డి సుడిగాలి పర్యటన

– నియోజకవర్గంలోని సీనియర్ నాయకులతో మంతనాలు...



సీనియర్ నాయకులతో మాట్లాడుతున్న జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఆదివారం టీడీపీ నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి సుడిగాలి పర్యటన చేసి టీడీపీ సీనియర్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయాలపై వారి సలహాలు సూచనలు తీసు కున్నారు. ఉదయం తంబళ్లపల్లె మండలం లోని రెడ్డికోట పంచాయతీలో దశాబ్దాలుగా ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకుని రాజకీయాల్లో కాకలు తీరిన నాయకుడు మాజీ సర్పంచ్ పద్మ నాభరెడ్డి ని కలుసుకొని ఆప్యాయంగా పలకరించి క్షేమసమాచారాలు అడిగి తెలుసు కుని తమ పూర్వపు బంధుత్వాన్ని పరిచయాలను నెమరు వేసుకు న్నారు. నేటి రాజకీయ పరిణా మాలపై ఆయనతో చర్చించి పలు సూచ నలు సలహాలు స్వీకరించారు. అదేవిధంగా పర్ల గొల్లవారిపల్లిలోని నల్లపరెడ్డి కుటుంబీకుల దేవర పెద్ద తిప్పారెడ్డిని కలు సుకొని ఆప్యాయంగా పలకరించి రాజకీయ సల హాలు సూచనలు అడిగి తెలుసు కున్నారు. తదుపరి కురబలకోట మండలం ముదివేడు పంచాయతీ సీనియర్ నాయకుడు భూమిరెడ్డి సురేందర్ రెడ్డిని కలుసుకొని తమలాం టి నాయకులు తమకు సహకరించాలని కోరారు. అనంతరం ముదివేడు క్రాస్ రోడ్ లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జయచంద్రారెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన వారిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడడానికి కాలసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరు లతో మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో సీనియర్ నాయకుల సలహాలు సూచనలు పాటించి నేటితరం నిరుద్యోగ యువత భవిష్యత్ ప్రణాళిక కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించు కోవడం అవసరమన్నారు. మా పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు తంబళ్లపల్లెలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడడానికి ఓ ప్రణాళికాబద్ధంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. దాసిరిపల్లి జయచంద్రారెడ్డికి తంబళ్లపల్లె మండలంలో స్థానిక ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఆయన వెంట మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, దాదం లోకనాథ్ రెడ్డి, తరుగు శివారెడ్డి, బీసీ నాయకుడు శివరాం, మైనార్టీ నాయకుడు ఫజులు, కందుకూరు వెంకటేశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి, నాగిరెడ్డి, లాయర్ సిద్ధారెడ్డి, యూత్ లీడర్ ఎర్రం రెడ్డి, భాస్కర తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం బలే పితాని కృషి చేయాలి

గౌడ సంగతుల క్యాలెండర్ ఆవిష్కరణలో సంఘం అధ్యక్షుడు కొండయ్య



**పులివెందుల మేజర్ న్యూస్ :** గౌడ సంఘం లోని ప్రతి ఒక్కరూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని పులివెందుల తాలూకా ఈడిగ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొండయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని మిట్టి మల్లేశ్వర స్వామి కళ్యాణమండపంలో నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈడికి గోడ సంక్షేమ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి ఆర్థికంగా అభివృద్ధి చెందిన విధంగా కురిచేయాలన్నారు సంఘంలోని ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సంఘం వారికి అండగా ఉంటుందన్నారు నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కులదైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఆల యానికి సంబంధించి త్వరలోనే సభ్యులతో చర్చిస్తామన్నారు. ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ గౌరవాధ్యక్షులు వెంకటసుబ్బయ్య పెద్ద రమణ చిన్న రమణ ఆర్ మురళి కండక్టర్ మధు కళ్యాణి ఉమాదేవి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు

# బత్యాల సమక్షంలో వైకాపాను వీడి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ,,శ్రీ బత్యాల చంగల్ రాయుడు సమక్షంలో వారి చేతుల మీదుగా కండువా వేయించుకుని ఆదివారం నాడు రాజంపేట టిడిపి కార్యాలయం నందు తెలుగుయువత అసెంబ్లీ ఉపాధ్యక్షుడు తులవ నరసింహారావు ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు మహంకాళి నరసింహ, పైడాకుల పవన్, గొట్టిముక్కల పవన్, మోతుకూరి పవన్, సతీష్, మేరువు శివ ఇంకా దాదాపు 50 కుటుంబాల వారు స్వచ్ఛందంగా వైకాపాను వీడి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా వైకాపాను వీడి టిడిపిలోకి చేరిన శ్రేణులు మాట్లాడుతూ వైకాపా నాయకులు మమ్మల్ని మాయమాటలు చెప్పి ఆ సమస్యలను కూడా పెడచెవిన పెడుతూ సుమారు నాలుగు సంవత్సరాల ఏడు నెలలు కాలయాపన చేశారని., ఎంతసేపు వైకాపా నాయకులు వారి స్వార్థాన్ని చూసుకుంటూభూకబ్జాలు,అక్రమఇసుక మాఫియా, ప్రశ్నించినవారిపైఅక్రమకేసులుపెడుతూ దౌర్జ న్యంగా వ్యవహరిస్తున్నారని వారి తీరు చెప్పిన మా య మాటలు ఇక మేము వెళ్ళాము అని వైకాపా నాయకులపై పూర్తిగా నమ్మకం కోల్పోయామని అందుకే వైకాపాల టిడిపిలోకి బత్యాల సమక్షంలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి గ్రామకమిటీఅధ్యక్షుడుగొంటుముక్కల పెంచల రావు, మేరువ సుబ్బరాయుడు, టియన్‌టియుసి అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భోగా మురళీకృష్ణ, టీఎన్ ఎస్ఎఫ్ నాయకులు తులవ సాయి, ప్రభాకర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

బి.టెక్ రవితో అడుగేద్దాం : మారెడ్డి జయభరత్ రెడ్డి



**తొండూరు మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలోని సైదాపురం గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీకార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి, తొండూరు మండల నాయకులు శివ మోహన రెడ్డి.కంచిరెడ్డి.సూర్యనారాయణ రెడ్డి.చంద్ర మోలిశ్వర రెడ్డి. నాగిరెడ్డి. రామ సురారెడ్డి.గంగయ్య. రవికుమార్ రెడ్డి.జగన్ రెడ్డి.నగంజనేయ రెడ్డి. బాలగంగి రెడ్డి. నరసింహారెడ్డి. శివనారయన రెడ్డి.రామచంద్ర రెడ్డి తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు

# ఎంజెఎస్ ఉమ్మడి కడప జిల్లా ఆత్మీయ సమావేశం



**కడప మేజర్ న్యూస్ :** ముస్లిం జన సైనికుల ఇప్పటివరకు పార్టీలో ఇది అంశాలలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటూ ఇదే విధంగా రానున్న రోజులలో ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తమవంతుగా కృషి చేస్తామని ఉమ్మడి కడప జిల్లా ముస్లిం జనసైన్యం ప్రతినిధులు తెలిపారు. ఆది వారం కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి కడపజిల్లా ముస్లిం జనసైనికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైన్యం కమలాపురం ఐటీ కో ఆర్డినేటర్ షరీప్ మాట్లాడుతూ ఉమ్మడి కడపజిల్లాలోని అందరితో కలిసి ముస్లిం జన సైన్యం ఎంజేఎస్ అనేపేరుతోసంస్థనుఏర్పాటు చేసుకోవడం జరిగిం దన్నారు. ఈ క్రమంలో తాము జనసేన పార్టీకి ఆర్థికంగా, నైతికంగా, భౌతిక మద్దతు తెలియ జేస్తూ జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరిం చేలా ముందుకు సాగాలని నిర్ణయించామన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ముస్లిం సామాజిక వర్గానికి తనవంతుగా అండగా నిలుస్తూ చేయూతనందిం చడాన్ని ఎం జేఎస్ వివరిస్తుంద న్నారు. ఇటువంటితరుణంలో తమ పార్టీ అధినేతకు మద్దతు తెలియజేయాల్సిన బాధ్యత తమందరిపై ఉందని గుర్తిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం జిల్లాతోపాటు ఇతర జిల్లాల్లో కూడా పర్యటించి ముస్లిం జనసైన్యం కార్యకలాపాలతోముందుకుసాగాలని నిర్ణయించా మన్నారు. మరోవైపు ముస్లింల హక్కుల సాధనకు తమ నిరంతర పోరాటాలు కొనసాగుతా యని ఆయన వివరిం చారు. ఈ నేపథ్యంలో ఎంజేఎస్ ప్రతినిధులు, ఆయా నియోజకవర్గాలకు చెందిన జనసేనఅభిమానులుపాల్గొన్నారు. ఈ సమావేశం లోషేక్‌అలీ,గౌస్, అలీ ఖాన్, కరిముల్లా, గటే బాబ్జి, సలీం,అబ్దుల్ మాలిక్ అలాగే 10 నియోజక వర్గాల ముస్లిం జన సైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# దువ్వూరులో కుళాయి మోటార్లు చోరీ

వరుస చోరీలతో బేంబేలెతుతున్న ప్రజలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు లో గత రెండు రోజులుగా ఇళ్ల దగ్గర ఉన్న కుళాయి నీటి మోటార్లు చోరికి గురవుతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు వాటిని అపహరించుక పోతున్నారు.మండల కేంద్రం లో ఇప్పటివరకు 8 నీళ్లు పట్టుకునే కొళాయి మోటార్లు చోరీకి గురై అయినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరం లో స్టేట్ బ్యాంకు కు ఎదురుగా నిర్మాణం లో ఉన్న రెండు బిల్డింగ్ లలో 2 మోటార్ లను దొంగలు ఎత్తు కెళ్లారు.దువ్వూరు మెయిన్ రోడ్, టీచర్ కాలనీ లలో కలిపిదాదాపు 8 మోటార్ లు చోరీకి గురి అయినాయని ఇంటి యజమానులు తెలుపుతున్నారు,ఒక్కోమోటర్‌విలువ10వేలనుంచి15 వేల వరకు ఉంటుంది. వచ్చేదివేసవికాలంకనుక మరిన్ని దొంగతనాలు జరుగుతాయని ప్రజలు భయ పడుతున్నారు.పోలీసులు ఈ చోరీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మోటర్ చోరీకి గురైన ప్రదేశం

# బిజెపి నాయకులకు రైల్వే కన్సల్టెన్సీ పదవులు

**జమ్మలమడుగు,మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు రైల్వే శాఖకు అదనంగా నలుగురు బిజెపి నాయకులకు కేంద్ర ఆదేశాల మేరకు గుంతకల్లు రైల్వే డివిజన్ ఆదేశాలు జారీ చేసింది.జమ్మలమడుగు తాలూకా కన్వీనర్ చౌడం కొండయ్య,మైలవరం మండల బిజెపి అధ్యక్షుడు నగళ్ళపాటి శ్రీనివాసులు, జమ్మలమడుగు మండల బిజెపి అధ్యక్షుడు సిలివెరి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు దొప్పని కొండయ్య లకు ఈ పదవులు ఇచ్చినట్లు వుత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఆదివారం జమ్మలమడుగు రైల్వే స్టేషన్ మాష్టర్ ను కలిసి తమ అధికారిక పత్రాలను సమర్పించారు.



# శ్రీ రాజా కళా నిలయంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణం లోని శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా ఆధ్వర్యంలో శ్రీ రాజా కళా నిలయం లో నృత్య చిన్నారుల సమక్షంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలను మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప కేక్ కట్ చేసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నృత్య శిక్షకులు మురళీ కృష్ణ, చెన్నయ్య,గంగాప్రసాద్,రాజు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు కేక్ తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మున్సిపల్ కార్మికుల నిరసన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులం దరం నిరవధిక సమ్మె 6.వరోజుఆదివారంప్రొద్దుటూరులో కొనసాగింది. ఈసందర్భంగావారు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. సిఐటియు గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి, సాల్మన్ మాట్లా డుతూ జగనన్న ఇచ్చినహామీలను అమలు చేయాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్ రద్దు చేసి, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, ప్రతినెల 5000 రూపా యలు పింఛన్ ఇవ్వాలని, జీవో నెంబర్ సెవెన్ ప్రకారం క్యాబ్ డ్రైవర్లకు 18500 జీతం ఇవ్వాలని, ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కరోనాలో తీసుకున్న కార్మికులకుఆప్కాసులోకలిపి వారికి వేతనా లు పెంచాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో తొందరగా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ హాజరవ్వగా, ఈ ధర్నాలో పట్టణ కమిటీ లీడర్లు పట్టణ అధ్యక్షులు చంటి. పట్టణ కోశాధికారి రాఘవేంద్ర. ప్రమీలమ్మ గురమ్మరమాదేవినీతమ్మ శాంతి మరియమ్మ నరసమ్మ అన్నపూర్ణ. మోహన్ ఓబయ్య. సురేషు.జాకోబు. మిగతా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# కడప పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తా

## నన్ను ఆశీర్వదించండి - డాక్టర్ సోనీ శ్రీ..



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కడప పార్లమెంట్ అభ్యర్థిగా ఇండిపెండెంట్గా పోటీ చేస్తానని కడప పార్లమెంట్ ప్రజలు ఆశీర్వదించాలని కడప పట్టణంలోని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వైజయంతి రెండవ కుమార్తె సోని శ్రీ తెలిపారు. కడప అంటే తనకు ప్రాణమని కడప ప్రజలు అంటే తనకు ఎనలేని అభిమానమని సేవా వృత్తిలో ప్రస్తుతం పనిచేస్తున్న తాను రాజకీయాలలోకి వచ్చి ప్రజలకు మరింత సేవా చేయాలని ఆశిస్తున్నానని ఆమె తెలిపారు. వ్యవసాయ కుటుంబంలో నుంచి వచ్చి డాక్టర్ వృత్తిలో స్థిరపడిన కుటుంబం తమదని జిల్లా ప్రజల కష్టాలు తమకు తెలుసని ఆమె అన్నారు. రాబోవు లోక సభ ఎన్నికలలో కడప పార్లమెంటు అభ్యర్థిగా తాను పోటీ చేస్తానని కడప పార్లమెంటు ప్రజల్లోకి సేవ చేసుకుని అవకాశం తనకు కలిగించాలని ఆమె ప్రజలను కోరారు..

# నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని



సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి , మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం టీడీపీనాయకులు, కార్యకర్తలు, నారా, నందమూరి, పవన్ కళ్యా ణ్, సుగవాసి అభిమానులు, ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, ప్రజలందరికీ 2024 నూతన సంవత్సరం మీ జీవితంలో సరికొత్త వెలుగులు నింపి, మీ కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రసాద్ బాబు మనసారా ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలకు, టిడిపి కుటుంబ సభ్యులకు ఆదివారం 2024 ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గురుస్వామి పూజలో పాల్గొన్న టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం,గుండ్లబురుజుకు చెందిన చింతల శ్రీరాములు కుటుంబ ఇలవేల్పు దేవుడు గురుస్వామి పూజ మహోత్సవం ఆదివారం గుడిశివారి పల్లి దగ్గర బంధుమిత్రులతో కోలాహలంగా జరిగింది. వారి ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్,రాటకొండ మధు బాబు,ఉదయ్ కుమార్,గండికోట గణేష్,శంకర,వేణు,తేరకాని రమణ, కిషోర్,ఉమాపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ గురుపూజ ఉత్సవం కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగిందని, వంశపార్యంపరంగా ఈ పూజలను జరుపుకోవడం ఆన వాయితి అన్నారు. మన సంస్కృతి,సాంప్రదాయాలకు పల్లెసీమలు నెలవుగా మారాయన్నారు. ఈ ఉత్సవంతోగుడిశివారిపల్లిలోసందడివాతావరణం నెలకొందన్నారు. మండలంలోజరిగేకార్యక్రమాలకుప్రజలుతననుఆహ్వానించడంఆనందంగా ఉందన్నారు. మండల ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.


సూర్య
**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# బీసీలను విస్మరించే పార్టీలకు ఎన్నికల్లో బుద్ధిచెబుతాం

## - ఏపీబీసీహెచ్ పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బీసీలను కేవలం ఓటర్లు గానే పరిగణిస్తూ రాజ్యాధికారానికి రాజకీయ పార్టీలు దూరం చేస్తున్నాయని బి.సి.హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల స్వర్గీయ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి నిరసన తెలిపారు. బడుగు,బలహీన వర్గాలుకు, పేదలకు రాజ్యాంగ ఫలాలు అందేవిధంగా రాజ్యాం గాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తి ఎండమావులుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం బడుగు బలహీన వర్గాలకు అం దాల్సిన ప్రయోజనాలు దక్కడం లేదన్నారు. కేవలం బిసిలను ఓటు బ్యాంకుగావాడుకొని ఓటర్లుగానే పరిగణిస్తూ ఓట్లు మీవి,సీట్లు మావిఅన్నవిధంగాపార్టీలువ్యవహరిస్తున్నాయనిఆరో పించారు. ఇందుకు ప్రస్తుతం అసెంబ్లీ అభ్యర్థులు ఎంపిక ప్రక్రియ ఇందుకునిదర్శనమన్నారు. అంతే కాకుండా కార్మికులకు, కర్షకులకు,రైతులకు,నిరుద్యోగులకు, యువ తకై నా న్యాయం జరుగుతోందా అని ప్రశ్నించారు. ఈ పరిస్థితులు నేపథ్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. సమాజంలో 80 శాతం ఉన్న బడుగు,బలహీన వర్గాలకు ఇప్పటికైనా రాజకీయంగా అసమానతలు తొలగించే విధంగా చర్యలు తీసుకొని అవకాశాలు అందించాలని డిమాండ్ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్నిపార్టీలు అవకాశాలు ఇవ్వ కుంటే ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకిఎట్టి పరిస్థితుల్లోను వెనకా డబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కులపోరాటసమితి నాయకులునాగినేని గోవిందు, రామ కృష్ణ, అమానుల్లా, నారాయణస్వామి, వెంకట రమణ, శేఖర్, రామలింగయ్య, రెడ్డెప్ప, రమేష్, చిన్నరెడ్డెప్ప, వెంకట్రమణ, గురు మూర్తి,నాగేంద్ర ప్రసాద్,శ్రీనివాసులుతోపాటుపలువురు పాల్గొన్నారు.





## అంగన్వాడి నిరసనకు మద్దతు తెలిపిన భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు శిశు అభివృద్ధి అధికారిని కార్యాలయం దగ్గర అంగన్వాడీ వర్కర్ ల సమస్యలపై 19- వ రోజు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆదివారం మద్దతు తెలిపి భోజన సదుపాయం కల్పించిన జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌చదిపిరాళ్లభూపేష్ సుబ్బరామి రెడ్డి ఈ సందర్బంగా భూపేష్ సుబ్బారామి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో పర్యటించినప్పుడు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ వర్కర్లకు 20000 కనీస వేతనం కల్పిస్తానని హామీఇచ్చారనిఅంగన్వాడీలసమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలనివారి డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలవాలని పిలవని పక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని రాబోయే2024ఎలక్షన్లోతెలుగుదేశం పార్టీ అధికారం వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినతర్వాతఅంగన్వాడీలసమస్యలను పరిష్కరిస్తారనిప్రజావేదికను అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం ఈ సైకో ప్రభుత్వానికి చెల్లుతుందని రాబోయే ఎలక్షన్లలో ఓటు అనే ఆయుధంతో ఈ సైకో ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి . కిరణ్ రాయల్ జమ్మలమడుగు మండలం తెలుగుదేశం పార్టీ బాధ్యులు నాగేశ్వర్ రెడ్డి శంకర్. నాయకులు అంగన్వాడి వర్కర్లు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించిన పుత్తా..



**కడప మేజర్ న్యూస్ :** స్థానిక రాయచోటి రోడ్ లోని మాధవి కన్వెన్షన్ హాల్లో చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన వెంకటకృష్ణారెడ్డి కుమారుడు వరుడు చిన్నారెడ్డి వధువు లక్ష్మి మాధురి ల వివాహానికి హాజరై నూతనవధూవరులను రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం ఎంతో సందడిగా ఈ వివాహ వేడుక జరిగింది, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు..

## ఉరి వేసుకునే విధంగా అంగన్వాడీల నిరసన సమ్మె



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 20వ రోజు అంగన్వాడీలు చెట్టుకు ఉరి వేసుకొని నిరసన సమ్మె కార్యక్రమాన్ని చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్ మాట్లాడుతూ..జీతం కోసం 20 రోజులుగా సమ్మె చేస్తూ ఉన్న పట్టించుకోని రాష్ట్ర ముఖ్యమంత్రికి .ప్రాణాలైనా వదులుతామని చెట్టుకు ఉరి వేసుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగిం దని వారన్నారు .కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి జగన్ మోహన్ రెడ్డి టూర్లకు, పర్యటనలకు, వెళ్తారే తప్ప మాకు జీతాలు పెంచకపో వడం ఎంతవరకుసమంజసం అన్నారు. ఈ ప్రభుత్వానికి రాబోయే రోజు ల్లో గడ్డు పరిస్థితి గా ఉంటుందని వారు అన్నారు. జనవరి శుభాకాంక్షలు, జనవరి పండుగ జరుపుకునే దానికి కూడా లేకుండా అంగ న్వాడీలను రోడ్లపై ఎక్కించడం దుర్మార్గమన్నారు .వెంటనే జగన్మోహన్ రెడ్డి జనవరి ఫస్ట్ రోజు చర్చలకు పిలిపించి జీవో తీసుకుని వచ్చి కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని పింఛన్ సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని గ్రాడ్యుయేట్ కల్పించాలని పాత బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి మేరీ, జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం.విజయమ్మ లక్ష్మీదేవిస్వాతి, ప్రభావతి,జమాలమ్మసుహాసిని మం దలఅధ్యక్షులు బొజ్జచిన్నయ్య అంగన్వాడి అధ్యక్షు రాలు వినోద దేవి, పోరుమామిళ్ల అంగన్వాడి సెక్టార్ లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

### - మా కడుపు కొట్టొద్దు అంటూ సచివాలయ సిబ్బందికి విజ్ఞప్తి

**మైదుకూరు మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ్మె 19 రోజులకు చేరుకుంది, ఈ నేపథ్యంలో మైదుకూరులో సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలు ర్యాలీగా బయలుదేరి 9వ వార్డు సచివాలయం దగ్గరకు చేరుకొని సచివాలయాన్ని ముట్టడించారు, ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు జీ,లక్ష్మీదేవి చెన్నమ్మ మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం సచివాలయ సిబ్బంది చేత ఒకటో తేదీ నుండి పనులు చేయిస్తామనడం సరికాదని సచి వాలయ సిబ్బంది మా బాధలను అర్థం చేసు కోవాలని మా పనులు సచివాలయ సిబ్బంది చేసి మా పొట్ట కొట్టడం సరికాదని భవిష్యత్తులో సమస్యల పైన మీరు రోడ్లమీదకు వచ్చిన ప్రభుత్వం వేరొకరితో పనిచేస్తుందని కావున తమ పనులు మీరు చేసి మా పొట్ట కొట్టే ప్రయత్నం చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు, సచివాలయ అధికారులు తమ విధి విధానాలు తెలుసుకోవాలని వేరొకరి విధుల్లోకి చొరబడే ప్రయత్నం చేయటం సరికాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి,శివకుమార్‌ఏఐటియుసి నియోజకవర్గం నాయ కులు శ్రీరాములు,శివరాం సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ సిఐటియు నాయకులు నాయకులు జహంగీర్ భాష,అంగన్వాడి నాయకురాళ్ళు, అనూ ష, రిజ్వాన,రమాదేవి లతా,తదితరులు పాల్గొన్నారు





# అద్భుత ఆధ్యాత్మిక కట్టడం అయోధ్య రామ మందిరం

### -500 సంవత్సరాల రామ భక్తుల కల జనవరి 22న నెరవేరబోతున్నది

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ 500 సంవత్సరాల రామభక్తుల కల జనవరి 22వ తారీఖున నెరవేరబోతున్నదని దేశవ్యాప్తంగా ఉన్న శ్రీరామ భక్తులందరూ కూడా ఆ రోజున మరొకసారి దీపావళి పండగ చేసుకోబోతున్నారని చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అందరికీ ఆదర్శ పురుషుడు మర్యాద రామన్న ఆయన శ్రీరామచంద్రుడు అయోధ్యలో పుట్టడం మనందరికీ తెలిసిన విషయమే అటువంటి మహాపురుషుని యొక్క ఆలయాన్ని తిరిగి నిర్మించుకోవడానికి మనకు 500 సంవత్సరాలు పట్టినదని దీనికోసం ఎంతోమంది రామభక్తులు కరసేవకులు ఆధ్యాత్మికవేత్తలు వివిధ రకాలుగా ఉద్యమాలు చేసి సుమారు నాలుగు లక్షల 50 వేల మంది వివిధ రకాలుగా ప్రాణ త్యాగం చేసిన అనంతరం నేడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు చొరవతో అందరినీ ఒప్పించి కోర్టులో న్యాయస్థానం హిందూ మనోభావాలకు అక్కడ చారిత్రక కట్టడాల ఆవశ్యకత అన్ని పరిశీలించాక ఈ స్థలం హిందువులకే చెందుతుంది ఆయన చెప్పిన పెమట ఎంతో కాలం నుండి వేచి చూస్తున్నా శుభతరణం జనవరి 16వ తారీకు నుండి గణపతి హెూమం తో మొదలై 22వ తారీఖున బాల రాముడు విగ్రహ ప్రతిష్ట దేశ ప్రధానమంత్రి దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి స్వామీజీలు పీఠాధిపతులు దేశంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన అందరి వ్యక్తులను ఆహ్వానించి వారందరి సమక్షంలో ఈ పండుగ జరుపుకోవడం చాలా ఆనందదగ్గ విషయం అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు ప్రతి ఇంటికి ఒకటో తారీకు నుండి ఇవ్వబడుతున్నాయి వాటన్నిటినీ స్వీకరించి ఇంట్లో పూజ చేసుకుని అయోధ్య రాముడికి మన ఇంటి దగ్గర నుంచే దీపం వెలిగించి మద్దతు తెలపాల్సిందిగా ఈ సందర్భంగా ప్రజలందరినీ కోరుతున్నాం.జగదభిరాముడి జన్మస్థానమైన అయోధ్యాపురి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నది. రామమందిరం ప్రారంభం, విగ్రహ ప్రాణప్రతిష్ఠకు సమయం దగ్గర పడుతుండటంతో నిర్మాణ, సుందరీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణంలో వివిధ రాష్ట్రాల కళాకారులు, కార్మికులు పాలుపంచుకుంటున్నారు. దేశ, విదేశాల నుంచి ఆలయానికి, శ్రీరాముడికి విశిష్టమైన కానుకలు వస్తున్నాయి.ప్రస్తుత రామ మందిరం డిజైన్ 1989లోనే రూపుదిద్దుకున్నది. దేవాలయాల ఆకృతులను రూపొందించడంలో నిష్ణాతులైన సోమ్‌పుర



కుటుంబీకులు ఈ డిజైన్‌ను అందించారు. అప్పటి వీహెచ్‌పీ అధిపతి అశోక్ సింఘాల్ విజ్ఞప్తి మేరకు, ఆయన అయోధ్యకు వెళ్లి భూమిని పరిశీలించాలని నిర్ణయించుకొన్నారు.కానీ, అక్కడి కట్టుదిట్టమైన భద్రత నడుమ అది కుదరలేదు. దీంతో ఆయన భక్తుడి వేషధారణలో లోపలికి వెళ్లి కాలి అడుగులతో ప్రాంగణాన్ని కొలిచారు. అనంతరం డిజైన్ రూపొందించారు. ప్రధాన ఆలయాన్ని ఎల్ అండ్ టీ కంపెనీ నిర్మించగా, ఉపాలయాలు, ఇతరత్రా నిర్మాణాలను టాటా కన్సల్టెన్సీ ఇంజినీర్స్ లిమిటెడ్ నిర్మిస్తున్నది. అష్టభుజి ఆకారంలో గర్భగుడి నిర్మాణం జరిగింది. రిక్టర్ స్కేల్‌పై 10 తీవ్రతతో భూకంపాలు వచ్చినా, మరే విధమైన విపత్తులు వచ్చినా కనీసం 2,500 ఏండ్లపాటు ఆలయం వాటిని తట్టుకొనేలా డిజైన్ చేసినట్టు ఆర్కిటెక్ట్ ఆశీశ్ సోంపురా తెలిపారు. ఆయోధ్య ఆలయ ప్రాంగణంలో 27 నక్షత్రాలకు సూచికగా 27 మొక్కలను గతంలో నాటారు. భక్తులు తమ జన్మ నక్షత్రాన్ని, రాశిని అనుసరించి ఆయా చెట్ల కింద కూర్చొని ధ్యానం చేసుకోవడం కోసమే ఈ వాటికను ఏర్పాటు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏడు ఖండాల్లోని 115 దేశాల్లో నదులు, సముద్రాల నుంచి తీసుకొచ్చిన నీటిని, 2,587 ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మట్టిని రామాలయ నిర్మాణంలో వినియోగించారు. వసుధైక కుటుంబం అన్న భారతీయ భావనను ప్రతిబింబించడానికే ఈ నిర్ణయం తీసుకొన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. అయోధ్యలో ఓ చిన్న టైలర్ దుకాణం (బాబూ లాల్ టైలర్స్)ను నడుపుతున్న సోదరులు భగవత్ ప్రసాద్ పహాడీ, శంకర్ లాల్ శ్రీవాస్తవ రామయ్యకు లావణ్యవస్త్రాలను తయారు చేస్తున్నారు. 3 దశాబ్దాల క్రితం శ్రీరామ జన్మభూమి పూజారి లాల్‌దాస్ శ్రీరాముడికి వస్త్రాలు కుట్టే పనిని భగవత్ ప్రసాద్ తండ్రి బాబూలాల్‌కు అప్పగించారు. అప్పటి నుంచి ఈ కుటుంబమే స్వామివారికి వస్త్రాలు సమకూరుస్తున్నది. ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయం గర్భగుడిలోని మూల విరాట్‌పై సూర్య కిరణాలు పడినట్లుగానే, రామమందిరంలోని బాల రాముడి విగ్రహంమీద శ్రీరామనవమి రోజు సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలుస్తున్నది.గర్భగుడిలో ప్రతిష్ఠించే బాల రాముడి ఎత్తు 51 అంగుళాలు. ఐదేండ్ల బాలుడి రూపంలో ఉండనున్న ఈ రామయ్య విల్లంబులు ధరించి, కమలంపై కూర్చొని ఉండనున్నట్టు సమాచారం. వాస్తవానికి ఇలాంటి విగ్రహాలను ముగ్గురు శిల్పులు వేర్వేరుగా రూపొందించారు. చివరకు ఇందులోంచి ఓ విగ్రహాన్ని ట్రస్ట్ ఓటింగ్ ద్వారా ఎంపిక చేసింది.ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా రామ మందిరం రూపుదిద్దుకొన్నది. ప్రస్తుతం అంకోర్‌వాట్‌లోని దేవాలయ సముదాయం ప్రపంచంలోనే అతిపెద్ద ఆలయంగా రికార్డుల్లో ఉన్నది. తర్వాతి స్థానాన్ని తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ఉన్న రంగనాథ స్వామి ఆలయం ఆక్రమించింది.మందిర నిర్మాణంలో నేల, గోడలు, మెట్లు, పైకప్పు.. ఇలా అంతటా రాతినే వినియోగించారు. ఎక్కడా ఇనుము, స్టీల్, సిమెంట్, కాంక్రీటును వాడలేదు. యూపీ, గుజరాత్, రాజస్థాన్ నుంచి ప్రత్యేక శిలలను తెప్పించారు. ఆలయానికి సమీపంలోని కరసేవక్‌పురంలో 30 ఏండ్ల కిందటే రాతిని చెక్కే పనులను ప్రారంభించడం జరిగింది. మొత్తం 110 ఎకరాల విస్తీర్ణంలో ఈ మందిర సముదాయం ఉంటుండగా, ప్రధాన ఆలయం 2.77 ఎకరాలలో నిర్మితమవుతుంది. 320 అడుగుల పొడవు, 235 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తైన శిఖరంతో, 12 ప్రవేశ ధ్వారాలతో ఆలయం నిర్మిస్తున్నారు. ఈ ఆలయ సముదాయంలో ఏకకాలంలో 10 లక్షల మంది వరకు ఉండవచ్చు. రామ మందిరం నిర్మాణం వ్యయం రూ 400 కోట్లు కాగా, మొత్తం సముదాయ నిర్మాణం పూర్తి అయ్యేందుకు రూ 1800 కోట్లు వ్యయం కాగలదని అంచనా వేస్తున్నారు. 2026 నాటికి మొత్తం సంపూర్ణ నిర్మాణం పూర్తవుతుంది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు బిజెపి పట్టణ కార్యదర్శి పి రమణ పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సూర్యచంద్ర బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బొజ్జ అభిరామ్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మాకం రవి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం: యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్




**కలసపాడు మేజర్‌న్యూస్:** బద్వేల్ లో పోరాటాలు, ఉద్యమాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారమవుతాయని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం బద్వేల్ పట్టణంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉద్యమాలు, పోరాటాలు లేకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. తమ ముందు తరం నాయకులు ఎన్నో పోరాటాల ద్వారా, త్యాగాల ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు సౌకర్యాలను, హక్కులను సాధించి పెట్టారన్నారు. దురదృష్టవశాత్తు నేటి పాలకుల విధానాల వల్ల సౌకర్యాలు, హక్కులు ఒక్కొక్కటి కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్ విధానం సైతం నేటి పాలకుల విధానాల వల్ల కోల్పోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించిన ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ వైఖరి వల్ల సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయన్నారు. పేదలకు నాణ్యమైన విద్య అందకుండా చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు, అందులో భాగంగానే ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర పనులలో భాగస్వాములను చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందకుండా చేస్తున్నారని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో ప్రభుత్వ విద్యకు పాడెగట్టారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ ఐదేళ్లలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు చేసిన మేలేమీ లేదన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని, ఉద్యోగులకు మెరుగైన వేతనాలు అమలు చేస్తామని, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుపడతామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పి చరిత్రలో నిలిచిపోయాడన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్మును సైతం తమ అవసరాల కోసం వాడుకొని ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత పిఆర్సీ, డిఏ బకాయిలు చెల్లించడంతోపాటు, నూతన పిఆర్సీ ని అమలు చేయాల్సి ఉండగా పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. ఉపాధ్యాయులు తమ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారనే కోపంతో పాఠశాలల పర్యవేక్షణ పేరుతో పాఠశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ను పాఠశాలలకు పంపి ఉపాధ్యాయులను తీవ్రంగా వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం రాబోయే నూతన సంవత్సరంలో యుటిఎఫ్ చేపట్టబోయే పోరాటాలలో భాగస్వాములు కావాలని ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి డి.గురు ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీచేరూపొందించబడినడైరీఎంతో ప్రయోజనకరంగా ఉందని, డైరీ కి అనుబంధంగా ఇవ్వబడిన జీవో పుస్తకం సర్వీస్ విషయాలతో, పలు ప్రభుత్వ ఉత్తర్వులతో ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, ట్రెజరర్ ఎ.గుర్రయ్య, మండల గౌరవాధ్యక్షులు ఎస్.సుబ్బరాజా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివ ప్రసాద్, జిల్లా కౌన్సిల్‌సభ్యులుపాల శ్రీనివాసులరెడ్డి, ఎస్.చెన్నయ్య, పి.వి.చంద్రశేఖర్, ఎం.నరేష్, కె.ఈశ్వరయ్య, ఎ.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమ్మెను జయప్రదం చేయండి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జనవరి 3న తలపెట్టిన ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్ పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా మదనపల్లి మున్సిపల్ కార్యాలయం దగ్గర నుండి సిటిఎం రోడ్డు,ఆర్టీసీ బస్టాండ్,అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ మున్సిపల్, కార్పొరేషన్,నగర పంచాయతీలలో పనిచేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ మరియు పర్మినెంట్ పారిశుద్ధ్య,ఇంజనీరింగ్ విభాగాల్లో స్కూల్ స్వీపర్ల, డ్రైవర్ల,పార్క్ వర్కర్ల,సమస్యల పరిష్కారానికై పారిశ్రామిక వివాదాలచట్టం – 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ (2) ప్రకారం సంక్రమిం పబడిన హక్కు మేరకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ.ఐ.టి.యు.సి, వై.యస్.ఆర్ టి.యు.సి,టియన్.టి.యు.సి,స్వతంత్ర కార్మిక సంఘాలు కలసి మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జనవరి 3న నుంచి సమ్మె చేపడతున్నట్టు తెలిపారు.తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ మదనపల్లి పట్టణ ఏఐటీయూసీ కార్యదర్శి తిరుమలప్ప,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వరప్రసాద్,శ్రీనివాసులు,మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, వాసు, మధు, భాగ్యలక్ష్మి, నరసింహులు, మున్సిపల్ స్కూల్ స్వీపర్లు భాస్కర,మాధవి,ఖుషిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఐపీసీ సెక్షన్లకు బదులు వైపిసి సెక్షన్లు అమలు

- నాలుగన్నరేళ్ల వైకాపా పాలనలో అప్పులు తప్ప,అభివృద్ధి శూన్యం
- అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ బిజెపి లక్ష్యం
- భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వైసీపీ పాలనలో ఏపీలో ఐపీసీ సెక్షన్లకు బదులు వైపిసి సెక్షన్లు అమలు జరుగుతోందని,నాలుగన్నరేళ్లలో అప్పులు తప్ప అబివృద్ధి శూన్యమని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు.ఆదివారం పట్టణంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం బీజేపీ రాజంపేట పార్ల మెంట్ అధ్యక్షులు సాయి లోకేష్,రాజంపేట పార్లమె ంట్ ప్రధాన కార్యదర్సులు ఆకుల కృష్ణమూర్తి, ఎల్లంపల్లి ప్రశాంత్,ఎస్టి మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,బీజేవైఎం నాయకులు బండి ఆనంద్, అసెంబ్లీ కన్వీనర్ పి.భగవాన్,పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి (జర్మన్ రాజు),సీనియర్ నాయకులు బర్నేపల్లి రవికుమార్,నాయకులు కే.మధుసూదన్, భాస్కర్,నాగరాజు తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర అప్పులు 3.50 లక్షల కోట్లు ఉండేవని,అవి ప్రస్తుతం 11 లక్షల కోట్లకు చేరుకు న్నాయన్నారు. వైకాపా నాయకులు సహజ వన రులను దోపిడీ చేస్తున్నారన్నారు.ముఖ్యంగా ఇసుక, మద్యం,మైనింగ్ ద్వారా కోట్లాది రూపాయలు దండుకుంటున్నార న్నారు.ముఖ్యమంత్రి చేతకాని విధానాలతో రాష్ట్రం అవినీతి,అరాచక, అప్పుల, అం ధకార ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలు మారుతున్న, ప్రభు త్వాలు మారుతున్న ఏపీ ప్రజల తలరాతలు మారలే దన్నారు. ఏపీలో ప్రస్తుతం అరాచక పాలన సాగు తోందన్నారు. ఎవరైనా ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు బనాయించడం, వేధిం చడం ఆనవా యితీగా మారిపోయిందన్నారు.రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలోకి రావాలన్నారు.నరేంద్ర మోడీ పాలనను దేశమంతా అందించడమే తమ ధ్యేయమన్నారు.ప్రస్తుతం ఏపీలో జనసేనతో తమ మైత్రి కొనసాగుతోందని,మరిన్ని పార్టీలతో పొత్తు విషయం పార్టీ అధిష్టానం తీసు కుంటుందని స్పష్టం చేశారు. అనంతరం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధిపై వైసీపీకి చిత్తశుద్ధి లేదన్నారు. ముఖ్యంగా మదనపల్లి అభివృద్ధిపై భారతీయ జనతా పార్టీది ప్రత్యేక ముద్ర అన్నారు.ఇటీవల కాలంలో ఒక కేంద్రీయ విశ్వ విద్యాలయం, మదనపల్లి నుండి తిరుపతికి భారత్ మాల పథకంలో భాగంగా రూ.2,200 కోట్లతో నాలుగు వరుసల నిర్మాణం జరుగు తోందన్నారు. అయితే ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం శూన్యమన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మదనపల్లి నియోజకవర్గంలో 17 వేల ఇళ్లు మంజూరు చేస్తే అందులో కేవలం 6600 ఇళ్లను మాత్రమే పూర్తి చేయడం శోచనీయమన్నారు.2008లో అప్పటి ఏపీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కడప –రాయచోటి – మదనపల్లి – బెంగళూరు రైల్వే లైను మంజూరు చేయిస్తే,దానిని ప్రస్తుతం ముఖ్య మంత్రి జగన్ మంగళం పాడడం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా ఎంతో ప్రాచుర్యం కలిగిన నీరుగట్టు వారి పల్లి పట్టు చీరలకు బ్రాండ్ తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగి పోయిందన్నారు.పేరు గొప్ప,ఊరుదిబ్బఅన్నచందంగా మదనపల్లి అభివృద్ధి మారిందని ఎద్దేవా చేశారు.ఇకపోతే తంబళ్లపల్లి నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డిపై జరిగిన దాడిని వారు ఖండించారు. నిందితులనుకఠినంగాశిక్షించాలని డిమాండ్ చేశారు. మరోసారి బిజెపి నాయకులపై దాడికి పాల్పడితే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు.



వల్లూరు మేజర్‌న్యూస్ : జిల్లా కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరులో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన వల్లూరు పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్సీ పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి హాజరై అక్కడ సంతకం చేసి వెళ్లారు. ఒక కేసు విషయంలో బెయిల్ పై ఉన్న బీటెక్ రవి ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్ కు వచ్చి సంతకం చేయాలని కోర్టు నిబంధన ఉండడంతో ఇక్కడికి రావడం జరిగింది. ఆయనను కలిసేందుకు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చారు. బీటెక్ రవిని కలిసిన వారిలో వల్లూరు టిడిపి మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

## డిసిసి మైనార్టీ చైర్మెన్ ఆడిటర్ మన్సూర్



**రాయచోటి, మేజర్‌న్యూస్:** గడచిన 2023 సంవత్సరంలోని చేదు అనుభవాలు, నష్టాలు, బాధలు మరచి కొత్త సంవత్సరం లో సరికొత్త ఆలోచనలు, మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని అన్నమయ్య డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ ఆకాంక్షించారు. 2024 నూతన సంవత్సరంలో కార్మికులు, కర్షకులు, శ్రామికులు, వ్యాపారులు తదితర అన్ని వర్గాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవిస్తూ, అభివృద్ధి బాటలో సాగిపోవాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నేత ఆడిటర్ మన్సూర్ మనసారా ఆకాంక్షించారు.ఆయన ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అట్లూరు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని, వైఎస్ఆర్సిపి నాయ కులకు, కార్యకర్తలకు, ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులకు, ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ... అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతోఆనందం గా ఉండాలని శ్రీ అవధూత అబ్బిరెడ్డి రెడ్డి స్వామి, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రజలకు మంచి జరగాలని భగవంతుని అట్లూరు మండల ఎంపిపి ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య తెలియజేశారు.